బాధితుడికి మాజీ మంత్రి పరామర్శ



బీఆర్ఎస్ నాయకుడు పురేందర్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

ఖిల్లాఘణపురం, నవంబర్ 23 : బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పురేందర్ ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ మహ బూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని నవోదయ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి శనివారం దవాఖానకు వెళ్లి పురేందర్‌ను పరామర్శించి ఆరోగ్య వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను మాజీ మంత్రి సూచించారు.

డబుల్ రోడ్ల విస్తరణ బాధితులను ఆదుకుంటాం

- ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

కేతేపల్లిలో డబుల్‌రోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

పాన్‌గల్, నవంబర్ 23 : రోడ్లవిస్తరణలో ఇండ్లు, ఇండ్లస్థలాలు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు కృషి చేస్తానని ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం మండలంలోని కేతేపల్లిలో రూ.కోటీ 99లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రధానరోడ్లు విస్తరణ పనులు, నూతన పీహెచ్‌సీ సబ్‌సెంటర్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా రోడ్డు విస్తరణ బాధితులు, స్థానిక నాయకులతో మాట్లాడారు. కార్యక్రమంలో పాలమూరు జిల్లా డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, ఆర్అండ్‌బీ డీఈ సీతారామస్వామి, ఏఈ రాకేశ్, ఓబీసీ జాతీయ కోఆర్డినేటర్ కేతూరి వెంకటేశ్, పగిడాల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రవికుమార్, మాజీ ఎంపీపీ వెంకటేశ్‌నాయుడు, మాజీ సింగిల్ విండో వైస్‌చైర్మన్ భాస్కర్ యాదవ్, నాయకులు మాజీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, నవంబర్ 23 : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ధరూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 24మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు, నాయకులు బండారి భాస్కర్, గడ్డంకృష్ణారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, విజయ్, రామన్న, శ్రీరాములు, దర్శెల్లి, మహ బూబ్ వీరన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ తక్షణమే ఇవ్వాలి

మదనాపురం, నవంబర్ 23 : కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు రూ.4వేల నుంచి రూ.6వేలకు పెంచి ఇవ్వాలని వికలాంగుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు చెన్నయ్య అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం మండలంలోని అజ్జకొల్లు గ్రామంలో గ్రామాధ్యక్షుడు పరశురాముడు, కార్యదర్శి మన్యం ఆధ్వర్యంలో దివ్యాంగులు పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుపర్చడంలో విఫలమైందన్నారు. ప్రతిపక్షాలపై చూపే శ్రద్ధ రాష్ట్ర ప్రజలపై సీఎం చూపిస్తే బాగుంటుందన్నారు. కార్యక్రమంలో శాంతన్న, కొండన్న, బాలచంద్రయ్య, శివమ్మ, ఆంజనేయులు, సుదర్శన్ గౌడ్ పాల్గొన్నారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, నవంబర్ 23 : రాష్ట్రప్రభుత్వం దివ్యాంగుల పింఛన్ రూ.6వేలకు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న కొత్త పింఛన్లు వెంటనే అమలుచేయాలని వికలాంగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహ, నాయకులు బంగారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పంచాయతీ కార్యదర్శి రమేశ్‌కు అందజేశారు. కార్యక్రమంలో బాలరాజు, స్వామి, మురళి, కుర్మయ్య, నారాయణ, సాయిలు, ఇంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Mulkalapallyకి చెందిన Mallela Thirupathaiah S/o Krishnaiah, Aged 49 years, Occ: agriculture R/o H.No. 2-116, Mulkalapally Village, Gadwal Mandal, Jougulamba Gadwal Dist., **Applicant / Borrower,** Mallela Jayamma W/o Mallela Thirupaiah, Aged 46 years, Occ:House hold, R/o H.No.2-40, Mulkalapally Village, Gadwal Mandal, Jougulamba Gadwal Dist., **Co-applicate / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షం లో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

All That the part and parcel of Agriculcure land in Sy.No. 303/A1 /1 extent Ac 0-03 gts,.situated within the limits of Miraspalle Village, Kothakota mandal, Wanaparthy Dist.
East: Land Sy. 304 Mallela Thirupathaiah. **West:** 84x40 ft Road, **North:** Sy.No.300, **South:** land of Uppari Bharath kumar.
ii) All That the Part and parcel of agriculture land in Sy .No. 304/A3/1 excent Ac 1-08 gts. situated within the limits of Miraspalle Village, Kothakota mandal, Wanaparthy Dist.
East: Land of Gutta and canal Kalva. **West:** Land of canal Kalva and Nilamma, **North:** Land of Bhagyamma and Nilamma, **South:** land of Mallela Thirupathaiah and Gutta.
iii) All That the Part and parcel of agriculture land in Sy .No. 304 /AA1/2 excent Ac 1-03 gts. situated within the limits of Miraspalle Village, Kothakota mandal, Wanaparthy Dist.
East: Land of Gutta. **West:** Land of canal Kalva, **North:** Land of Bhagyamma, **South:** land of Bhagyamma .
iv) All That the Part and parcel of agriculture land in Sy .No. 302 /A21(0.08 gts) 304/AA1/1(Ac0-36) total excent Ac 1-04 gts. situated within the limits of Miraspalle Village, Kothakota mandal, Wanaparthy Dist.
Boundaries of Sy.No. 302 /A2/1,
East: Land of Kattu Kalva. **West:** Land Boya Pakkiraiah, **North:** Land of Gutta, **South:** land of Uppari Bala Swamy.
Boundaries of Sy.No. 304 /AA1/1,
East: Land of Urra Gattu. **West:** Land of Kattu Kalva, **North:** Land of Uppari Bhagyamma, **South:** land ofBharath Kumar (Babu).

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Mulkalapallyకి చెందిన Mallela Thirupathaiah S/o Late Krishnaiah, Aged 49 years, Occ:business R/o H.No. 2-116, Mulkalapally Village,Gadwal Mandal, Jougulamba Gadwal Dist., **Applicant / Borrower,** Mallela Thirupathaiah S/o Late Krishnaiah,@ Mallela Krishnaiah Aged 49 years, Occ:business R/o H.No.2-116, Mulkalapally Village, Gadwal Mandal,Jogulamba Gadwal Dist., **Co-applicate / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షం లో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

All That the part and parcel of residential house bearing No. 2-116 total extent 225 Sq.yards RCC roof ground floor plinth area 761.06 Sq.yards, total 1522.12 Sq.fts, situated within the limits of Mulkapally Village, Gadwal, Jogulamba Gadwal.
Bounded by: East: Open place of Krishna. **West:** Road, **North:** House Of Jaggu, **South:** House Of Sala Thayanna.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE

★LUXURIOUS INDEPENDENT HOUSE FOR SALE AT YENUGONDA, G+1 . 150 Sq.Yrds., Prime location, secure neighborhood, all the essential amenities located nearby. Price : 1 crore, **Contact : 9966698792, 9505506523.**

NT- MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఆహార పదార్థాలు నాణ్యతగా లేకుంటే తిరిగి పంపించాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, నవంబర్ 23 : వసతి గృహాలకు సరఫరా అయ్యే బియ్యం, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలు నాణ్యత లేకుంటే తిరిగి పంపించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ కళాశాల వసతి గృహం, ఐజయ్య కాలనీలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహం, కళాశాల వసతి గృహాలను శనివారం తనిఖీ చేశారు. ముందుగా బియ్యం, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి వసతి గృహంలో ఫుడ్ సూపర్‌వైజర్, విద్యార్థుల మెస్ కమిటీ ఏర్పాటు చేసు కొని ఆహార పదార్థాలు వచ్చినప్పుడు నాణ్యత పరిశీలించి వారి సంతకాలు తీసుకోవాలన్నారు. స్టాక్ రిజిస్టర్, డైలీ రిజిస్టర్‌లో ఫుడ్ సూపర్‌వైజర్‌తో పాటు మెస్ కమిటీ సభ్యుల సంతకాలు ఉండాలని ఆదేశించారు. రిజిస్టర్ల నిర్వహణ సరిగ్గా లేకపోవడంపై కలెక్టర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహ విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడగా భోజనం బాగుందని, భోజనశాల లేకపోవడంతో ఆరుబయట భోజనం చేయాల్సి వస్తుందని సమస్యను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కలెక్టర్ ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో తాసీల్దార్ రమే శ్‌రెడ్డి, డీడీసీవో తిరుతపయ్య, మన్నాన్, ప్రిన్సిపాల్, హాస్టల్ వార్డెన్ రాజు ఉన్నారు.

ధాన్యం శుభ్రం చేసుకోడానికి ఫ్యాన్లు ఉంచాలి

పెద్దమందడి, నవంబర్ 23 : ప్రతి ధాన్యం కొను గోలు కేంద్రంలో ధాన్యం శుభ్రం చేసుకోడానికి ఫ్యాన్లు ఉంచాలని, నాణ్యమైన ధాన్యాన్ని కొను గోలు చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మండలంలోని మణిగిల్ల గ్రామంలో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొను గోలు కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. ముందుగా రైతులతో మాట్లాడారు. కొను గోలు కేంద్రంలో 40కిలోలకు అర కిలో అదనంగా తూకం చేసి వరి బస్తాలు మిల్లులకు పంపిస్తే అక్కడ తూకం తక్కువ చేసి చూపుతున్నారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలెక్టర్ లారీ వెంట ఒక రైతును మిల్లుకు పంపించాలని రైతు సమక్షంలో తూకం చూసుకోవాలని సూచించారు. ఆయనతో పాటు డీపీఎం అరుణ, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు , రైతులు ఉన్నారు.

వసతి గృహాలను తనిఖీ చేసిన డీపీవో

అమరచింత, నవంబర్ 23 : మండలంలోని పాంరెడ్డిపల్లి శివారులోని కస్తూర్బా పాఠశాలను, చంద్రనాయిక్ తండా శివారులోని బాలుర ఎస్సీ వసతిగృహాలను శనివారం మండల స్పెషల్ ఆఫీసర్, డీపీవో ఎంఈవో భాస్కర్‌సింగ్, ఎంపీడీవో శ్రీనివాసులుతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని ఆదేశించారు. ఎస్సీ వసతి గృహానికి ప్రహరీ నిర్మాణం కోసం ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్‌వో స్వప్న, వసతిగృహం వార్డెన్ చంద్రన్ ఉన్నారు.

నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

మదనాపురం, నవంబర్ 23: ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని మండల ప్రత్యేకాధికారి మల్లికార్జున్ అన్నారు. శనివారం ఎంపీడీవో ప్రసన్నకుమారితో కలిసి మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు. హాస్టల్ గదులు, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తనిఖీలో భాగంగా స్టోర్‌లో ఉన్న కిరాణా సామాన్లు, బియ్యాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

వసతి గృహంలో కూరగాయలను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈవో

ఖిల్లా ఘణపురం, నవంబర్ 23 : మండలకేంద్రంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను శనివారం ఎంఈవో జయశంకర్ తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి విద్యార్థులను భోజనం ఎలా ఉందని అడగగా బాగుందని విద్యార్థులు సంతృప్తితో సమాధానం ఇచ్చారు. దీంతో ఆయన వంట సిబ్బందిని ప్రశంసించారు. అదేవిధంగా బాలుర ఉన్నత పాఠశాలలో నో బ్యాగ్ డేలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, మధ్యాహ్న భోజన ఇన్‌చార్జి అంజలయ్య, సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, సురేందర్‌రెడ్డి, భానుప్రకాశ్, విద్యార్థులు పాల్గొన్నారు

ఉండవెల్లిలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీనివాసులు

నాణ్యమైన భోజనం అందించాలి

- ఆర్డీవో శ్రీనివాస్‌రావు

అలం పుల్ చౌరాస్తా, నవంబర్ 23 : విద్యార్థుల భోజనం విషయంలో ఉపాధ్యాయులు, ఏజెన్సీలు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్డీవో శ్రీనివాస్‌రావు హెచ్చరించారు. శనివారం ఉండవల్లి మండలంలోని పుల్లూరు, ఉండవల్లిలో జిల్లా పరిషత్, ఉన్నత పాఠశాలలు, ఎస్సీ వసతిగృహం, మైనార్టీ బాలికల పాఠశాల, కస్తూర్బా పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. ముందుగా ఆయా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యను అందించాలన్నారు. ప్రతి రోజు పాఠశాలలో ఉపాధ్యాయుల పర్యవేక్షణలో మధ్యాహ్న భోజనం ఏజెన్సీ వారు వండాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలన్నారు. ప్రతి రోజూ ఒక ఉపాధ్యాయుడు తిన్న తర్వాతే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో తాసీల్దార్ హరికృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జెడ్పీ సీఈవో తనిఖీలు

మల్దకల్, నవంబర్ 23 : మండల కేంద్రంలోని వసతి గృహం, కసూర్బా పాఠశాల, ప్రాథమిక పాఠశాలలు, అలాగే జెడ్పీ పాఠశాలను శనివారం జెడ్పీ సీఈవో కాంతమ్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల విద్యార్థులతో మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు. అనంతరం పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు అందించే భోజనం నాణ్యమైనదిగా ఉండాలని హెచ్‌ఎంలకు సూచించారు. పదో తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అనంతరం జెడ్పీ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, ఎంఈవో సురేశ్, ఎంపీవో రాజశేఖర్, హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రాజేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మల్దకల్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సీఈవో కాంతమ్మ

మెనూ ప్రకారం అందించాలి

ఇటిక్యాల నవంబర్ 23 : వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని మెనూ ప్రకారం అందించాలని మండల ప్రత్యేక అధికారి, డీపీవో శ్యాంసుందర్ సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో తాగునీరు, కిరాణా సామగ్రి, కూరగాయలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహ్మద్ అజర్ మొయినుద్దీన్ ఉన్నారు.

స్కాలర్స్ యాజమాన్య సభ్యులను సన్మానిస్తున్న డీఐఈవో అంజయ్య

అవార్డులు బాధ్యతలను పెంచుతాయి

- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య

వనపర్తి టౌన్, నవంబర్ 23 : అవార్డులు సమాజ సేవ తత్పరతను, బాధ్యతను రెట్టింపు చేస్తాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అంజయ్య అన్నారు. గతవారం ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ ఎకనామికల్ అండ్ సోషల్ రిఫార్మ్, రాయల్ అకాడమీ బ్రాంప్టన్ కెనడా యూనివర్సిటీ సంయుక్తంగా బెంగుళూరులో స్కాలర్స్ విద్యా సంస్థల యాజమాన్యాన్ని ఔట్‌స్టాండింగ్ అకాడమిక్ ఎక్సలెన్స్ నేషనల్ అవార్డుతో సత్కరించింది. ఈ సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని స్కాలర్స్ కళాశాల ప్రాంగణంలో సభ్యులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వరప్రసాదరావు, డాక్టర్ సత్యనారాయణరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డిలను ఇంటర్మీడియట్ జిల్లా అధికారి అంజయ్య సన్మానించారు. మహారాష్ట్ర, ఒరిస్సా, కర్ణాటక , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు కలిపి వివిధ రంగాలలో కృషి చేసిన ఐదుగురికి వ్యక్తిగతంగా సంస్థలుగా గుర్తించి స్వీయ సర్వేతో విద్యారంగంలో మూడు దశాబ్దాలుగా కృషి చేసినందుకు ఈ అవార్డు ఇవ్వడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సర్వోతోముఖాభివృద్ధికి స్కాలర్స్ విద్యా సంస్థల కృషి గణనీయమైనదన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ శ్రీధర్, మధుసుదన్‌గుప్తా, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ నాయకంటి నర్సింహాశర్మ, వ్యాయామ ఉపాధ్యాయులు విజయ్, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

కేఎల్ఐ కాల్వలో దూకి వ్యక్తి ఆత్మహత్య

రేవల్లి, నవంబర్ 23 : భార్యాభర్తలు గొడవపడి క్షణికావేశంలో ఓ వ్యక్తి కాల్వలో దూకి ఆత్మహత్యకు పాలపడిన ఘటన శుక్రవారం చోటుచేసుకున్నది. ఎస్సై రాము కథనం ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా గుడిపల్లి గ్రామానికి చెందిన బంగారయ్య (65), లక్ష్మమ్మ దంపతులు. వీరు శుక్రవారం గొడవపడగా బంగారయ్య క్షణికావేశంలో గుడిపల్లి గ్రామ వద్ద ఉన్న కాల్వలోకి దూకేశాడు. ఈ దృశ్యాన్ని చూసిన స్థానికులు కుటుంబసభ్యులు సమాచారం ఇచ్చారు. కాల్వలో గల్లంతైన వ్యక్తిని కాపాడేందుకు గ్రామస్తులు ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. విషయం తెలుసుకున్న నాగర్‌కర్నూల్ పోలీస్ సిబ్బంది వెంటనే కాల్వ నీళ్లు బంద్ చేసి వెతికినా వ్యక్తి ఆచూకీ లభించలేదు. అయితే శనివారం వనపర్తి జిల్లా రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామ శివారు లో మృతదేహం కనిపించడంతో స్థానికుల సమాచారం మేరకు పోలీసులు బంగారయ్యగా గుర్తించి రేవల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పోస్టుమార్టం చేయించి కుటుంబసభ్యులకు అప్పగించారు. మృతుడి కుమారుడు కాశీం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

ఒకే ఆలయంలో వరుసగా చోరీ

వడ్డేపల్లి, నవంబర్ 23: శాంతినగర్‌లోని మారుతినగర్ ఆంజనేయస్వామి ఆలయంలో వరుసగా రెండురోజులు చోరీ జరిగిన ఘటన చోటుచేసుకున్నది. గురువారం ఆలయంలో దొంగలు చొరబడి తాళాలు పగలగొట్టి ఆలయ సామగ్రి, గంటలను దొంగలించారు. ఇది జరిగి 24గంటలు గడవక ముందే పట్టపగలు హుండీని ఎత్తుకెళ్లి పగుల గొట్టి డబ్బు తీసుకెళ్లి హుండీని అక్కడే పారవేసి వెళ్లారు. పోలీసులు గస్తీ పెంచాలని ప్రజలు కోరుతున్నా పోలీసులు మాత్రం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఉచిత సలహాలు ఇస్తున్నారని కాలనీవాసులు వాపోతున్నారు.

క్రీడలు ఐక్యతకు చిహ్నాలు

- ఎస్‌ఏపీ చైర్మన్ కొత్తకాపు శివసేనరెడ్డి

ఎర్రవల్లి చౌరస్తా, నవంబర్ 23 : క్రీడలు ఐక్యతకు చిహ్నాలని ఎస్‌ఏపీ చైర్మన్ కొత్తకాపు శివసేనరెడ్డి అన్నారు. ఎర్రవల్లి చౌరస్తాలో మాజీ సర్పంచ్ రవి, హనుమాన్ యూత్, ఆర్గనైజర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతిగా శివపురం టీంకు రూ.80వేలు, రెండో బహుమతిగా గూడూరుకు రూ.40వేలు అందజేశారు. అనంతరం ఎర్రవల్లి మండలంలో నిరుపయోగంగా ఉన్న గ్రీన్‌ఫీల్డ్ స్టేడియాన్ని పరిశీలించి మౌలిక వసతులు కల్పించి తిరిగి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్

- ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి టౌన్, నవంబర్ 23 : నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శనివారం అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐ , 12 మంది ఎస్సైలు, 80 మంది పోలీస్ సిబ్బందితో ఎస్పీ వనపర్తి రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జంగాలగుట్ట, బుడగజంగాల కాలనీలో తనిఖీలు నిర్వహించి 250 ఇండ్లను సోదాలు చేశారు. పత్రాలు సరిగా లేని, నెంబర్ ప్లేట్లు లేని రెండు కార్లు, 3 ఆటోలు, 25 బైక్‌లను సీజ్ చేసి రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సంబంధిత యజమానులు తమ వాహన ధ్రువ పత్రాలను చూపించి వాహనాలను తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రామదాస్ తేజావత్, డీ ఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐలు కృష్ణ, రాంబాబు, సాయుధ దళ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అప్పలనాయుడు, రూరల్ ఎస్సై జలంధర్‌రెడ్డి, ఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

డయాబెటిస్ స్క్రీనింగ్ వేగంగా పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి టౌన్, నవంబర్ 23 : మిషన్ మధుమేహ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎంపిక చేసిన 5 పీహెచ్‌సీల పరిధిలో 30ఏండ్లు దాటిన ప్రతి ఒక్కరికీ డయాబెటిస్ స్క్రీనింగ్ వేగంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్‌తో కలిసి శనివారం మెడికల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 30 ఏండ్లు పైబడిన ప్రతి ఒక్కరికి డయాబెటిస్ స్క్రీనింగ్ చేపట్టాలని, స్క్రీనింగ్ చేసేటప్పుడు వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసి ఆబా (ఆయుష్మాన్ భారత్) ఐడీ జనరేట్ చేయాలన్నారు. ఆశలు, సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, మెడికల్ ఆఫీసర్లు సమన్వయంతో చేసుకుంటూ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు ఎంతమందికి స్క్రీనింగ్ పూర్తి చేశారు అని అదనపు కలెక్టర్ ప్రశ్నించగా, 29వేల మందికి పూర్తయిందని అధికారులు సమాధానం ఇచ్చారు. సమావేశంలో వైద్యాధికారులు, హెల్త్ అసిస్టెంట్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలి

మాట్లాడుతున్న సునీల్ వాల్మీకి

పెబ్బేరు, నవంబరు 23 : కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేర్చేందుకు సోషల్ మీడియా వారియర్స్ చురుకుగా పనిచేయాలని బీఆర్ఎస్ జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి సునీల్ వాల్మీకి అన్నారు. పెబ్బేరులో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ అవగాహన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. రాబోవు రోజుల్లో వారియర్స్‌కు పార్టీలో గుర్తింపు లభిస్తుందని, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అందరికీ అండగా ఉంటారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాములు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దిలీప్‌రెడ్డి, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు రమేశ్ పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాలెందుకు?

పాన్‌గల్, నవంబర్ 23: నెరవేరని ఎన్నికల హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించడం సిగ్గుచేటని మాజీ ఎంపీటీసీ కృష్ణ అన్నారు. మండలంలోని గోప్లాపుర్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ విజయోత్సవాలు నిర్వహించే హక్కే లేదన్నారు. ఫార్మా పేరుతో లగచర్లలో గిరిజనుల భూములను లాక్కోవడం, రైతుబంధు ఎగొట్టడం, రైతులకు మద్దతు ధర ఇవ్వకపోవడం వంటి చర్యలతో తెలంగాణలో ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నారన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు సీఎం రేవంత్‌రెడ్డి భజన చేస్తూ కాలం గడుపుతున్నారని ఆరోపించారు.

ఘనంగా ఆర్ఎస్‌పీ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసిన సంబురాలు చేసుకున్న బీఆర్ఎస్, స్వేరోస్ నాయకులు



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు నాయుడు

నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ. నవంబర్ 23: ప్రజా సేవ కోసం తన ఉద్యోగాన్ని సైతం త్యాగం చేసిన ప్రజల నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని పలువురు కొనియాడారు. శనివారం జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లో వివిధ మండలాలు, ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలను , బీఆర్ఎస్, స్వేరోస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వనపర్తిలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి స్వగృహంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతునాయుడు తన నివాసంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ దవాఖానలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గద్వాల జిల్లా కేంద్రంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ టీం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం శనివారం ఏర్పాటు చేయగా బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంత్ నాయుడు పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు.

వనపర్తిలో మాజీ మంత్రి నివాసంలో కేక్ కట్ చేసి ఆర్ఎస్‌పీ జన్మదిన వేడుకలునిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెండింగ్ ఏరియర్స్ చెల్లించాలి

అమరచింత, నవంబర్ 23: మున్సిపాలిటీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఎనిమిది నెలల ఏరియల్స్ బిల్లులను తక్షణమే చెల్లించాలని శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులకు ఆందోళన చేపట్టారు అనంతరం కమిషనర్ నూరుల్‌నదీబ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రమేశ్, మున్సిపల్ కార్మికుల జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ తొమ్మిది నెలల ఏరియర్స్ బిల్లులు పెండింగ్‌లో ఉండగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన చేపడితే వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన అధికారులు ఒక్క నెల బిల్లులను మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నరన్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని లేకపోతే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు తిప్పన్న, ప్రేమ్‌కుమార్, హరికృష్ణ, శ్రీనివాసులు, ప్రదీప్, మహేందర్, తిరుపతన్న మహిళా కార్మికులు ఉన్నారు.

మానవత్వం చాటుకున్న హోటల్ నిర్వాహకుడు

అయిజ, నవంబర్ 23 : పట్టణంలోని ఉరుకుంద ఈరన్నస్వామి హోటల్ నిర్వాహకుడు తిరుమలేశ్ పట్టణంలోని అనాథలు, అభాగ్యులు, పీహెచ్‌సీలోని రోగులకు ఆహార పొట్లాలను అందజేసి మానవత్వం చాటుకున్నాడు. శనివారం కొత్త , పాత బస్టాండ్, తిక్కవీరేశ్వరస్వామి ఆలయం, పీహెచ్‌సీలోని రోగులకు అన్నం ప్యాకెట్లను పంపిణీ చేశారు.

బీఆర్ఎస్ నాయకుడికి ఘన నివాళి

మదనాపురం, నవంబర్ 23 :మదనాపురం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సుల్తాన్ శుక్రవారం ఆత్మకూరు సమీపంలో జరిగిన రోడ్డుప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శనివారం సుల్తాన్ భౌతికదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల మాట్లాడుతూ సుల్తాన్ ఆకస్మిక మృతి పార్టీకి తీరని లోటన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి, మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, నాయకులు బాలకృష్ణ, వాసురెడ్డి, కరుణాకర్, నర్సింహాగౌడ్, అశోక్ యాదవ్, రాజ్‌కుమార్, సత్యం యాదవ్, వెంకటేశ్ యాదవ్, శ్రీనివాసులు, వెంకటేశ్ నాయుడు, కురుమూర్తి పాల్గొన్నారు.

విద్యార్థులు భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

- ప్రతిభా విద్యార్థులకు బహుమతుల ప్రదానం

వనపర్తి టౌన్, నవంబర్ 23: విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాలను అవలవర్చుకొని భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సూర్య చంద్ర ప్యాలెస్ హైస్కూల్‌లో జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనల ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాలను అలావాటు చేయాలని, వైజ్ఞానిక ప్రదర్శనల వల్ల విద్యార్థుల్లో సృజనాత్మక శక్తి అలవడుతుందన్నారు. విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనబర్చి వనపర్తి జిల్లాకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.